మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 03-09-2021 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 304 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మహానేత వైఎస్సార్‌కు సీఎం వైఎస్ జగన్ నివాళి



పులివెందుల: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. తన కుటుంబ సభ్యులతో కలసి గురువారం ఉదయం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల, వైఎస్ భారతి నివాళులర్పించారు. వైఎస్సార్‌ను స్మరించుకుంటూ మౌనం పాటించారు.

## వైఎస్సార్ ఆచరణలో నుంచి ఓ మహావృక్షం పెరిగింది

### వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం



అమరావతి: పాలకుడు ఎలా ఉండాలో చూపించిన వ్యక్తి మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ 12వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, జూపూడి ప్రభాకర్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తెలుగు అకాడెమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ఆచరణలో

తరువాయి 2లో..

## మనసున్న మహారాజు వైఎస్ఆర్

### వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసెరిగి వారి కష్టాలు తెలుసుకొని పరిపాలన సాగించారని ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ విప్లవం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి అన్నారు. ప్రజల మనసెరిగి పరిపాలిస్తే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని ప్రజల మనసుని, ప్రజల నాడిని తెలుసుకొని పరిపాలించిన నాయకుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా మద్దెలపాలెం లోని నగర వైఎస్ ఆర్ పార్టీ కార్యాలయంలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా చిలిచాలయని అన్నారు. ఆరోజు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చూపిన మార్గమేనని ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలేనని అన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ సంక్షేమ పథకాల అమలులో తండ్రికి మించిన తనయుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కీర్తంపబడుతున్నారని అన్నారు. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో ఆయన చూపిన దారిలో ప్రజల మనసెరిగి పరిపాలన కొనసాగిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

**పార్టీలకు అతీతంగా ప్రజలకు సుపరిపాలన అందిండమే లక్ష్యంగా పనిచేయాలి**

ఏ పార్టీకి చెందిన వారైనా అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. జివిఎంసి ఎన్నికలలో విజయం సాధించిన కార్పొరేటర్లలందరూ నగర అభివృద్దే ధ్యేయంగా, నగర ప్రజలు మనసెరిగి ముందుకు సాగాలని కోరారు.

ఎన్నికల ముందే పార్టీలని గెలిచిన తరువాత అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం చేపట్టేలా పనిచేయాలని కోరారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి వ్యతిరేకంగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టవద్దని కార్పోరేటర్లం దరికీ అభ్యర్థిస్తున్నానని అన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసామని దానికి

తరువాయి 2లో..

## అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు

### జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున




విశాఖపట్నం : అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున తెలిపారు. గురువారం రోలుగుంట మండలం కొండ పాలెం గ్రామం లో నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న ఇళ్ల కాలనీలలో ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేద కు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇళ్ళ నిర్మాణాలను కూడా చేపడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. నిర్మాణ పనులు వేగవంతంగా చేయాల్సిందిగా లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. నాడు- నేడు కార్యక్రమానికి కోట్లాది రూపాయలను ఖర్చుచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నదని,

తరువాయి 2లో..

## పెంచిన వంట గ్యాస్ ధరలపై కేంద్రం పునరాలోచించాలి

- ఈ మత్స్యకార యాప్ ద్వారా మత్స్యశాఖ సేవలన్నీ అనుసంధానం
- దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్ఆర్ కు ఘన నివాళి
- ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : కరోనా దెబ్బకు ఉపాధి, వ్యాపారాలు పూర్తిగా కుంటుపడ్డాయని ఈ సమయంలో కేంద్రం వంట గ్యాస్ ధరలు పక్షం ర్జోల్లో రెండు సార్లు పెంచడం సామాన్యుడికి మోయలేని భారం అవుతుందని దీనిపై కేంద్రం పునరాలోచించాలని రాజ్యసభ సబ్యులు వైకాపా ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి కోరారు . గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. సబ్సీడీ సిలండర్ పై 25 రూపాయలు, కమర్షియల్ సిలండర్ పై 75 రూపాయలు పెంచి ప్రజలపై కేంద్రం పెనుభారం మోపిందని అన్నారు ఈ విపత్కర పరిస్థితుల్లో గ్యాస్ ధర పెంపు ప్రజలకు కష్టాల్లోకి నెట్టడమేనని అన్నారు. వ్యవసాయానికి సంబందించిన సేవలన్నీయాప్ ద్వారా రైతులకు అందుబాటులోకి తెచ్చినట్లు మత్స్యశాఖ అందించే సేవలన్నీఅనుసంధానిస్తూ ఈ-మత్స్యకార యాప్ ను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిందని విజయసాయి రెడ్డి తెలిపారు. గురువారం నాడు మరో ట్వీట్ ద్వారా ఈవిషయాన్ని ప్రస్తావిస్తూ "అప్పడా", రిజిస్ట్రేషన్లు, వివిధ పథకాలు, చేపలు, రొయ్యలు చెరువుల నమోదు, వినూత్న ఆక్వాకల్చర్ యూనిట్ల నమోదు, మెదలగు ప్రక్రియంతా ఈ యాప్ ద్వారానే చేసుకునే విధంగా సులభతరం చేసిందని అన్నారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 12 వర్ధంతి పురష్కరించుకొని ఆ మమానేతకు ఘణ నివాళి అర్పించినట్లు తెలిపారు. విశాఖపట్నంలోని మద్దెలపాలెంలో వైకాపా కార్యాలయంలో, ప్రాజాప్రతినిధులు, పార్టీ ముఖ్యులతో కలపి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించినట్లు ట్వీట్ ద్వారా తెలిపారు.

## మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చాం

### : హోంమంత్రి సుచరిత




గుంటూరు: మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర హోంమంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. దిశా చట్టం రాష్ట్రపతి అనుమతి పొందే సమయానికల్లా చట్టాన్ని అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరోవైపు కొంతమంది దిశ పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళన చేస్తున్నారని, అలా దిశ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలు చేయడం బాధాకరమని అసహనం వ్యక్తం చేశారు. అనేక మంది మహిళలు ఇప్పటికే దిశ యాప్ ద్వారా రక్షణ పొందుతున్నారని గుర్తు చేశారు. గతం ప్రభుత్వంలో మహిళా తహశీల్దార్ పై ఎమ్మెల్యే దాడి చేసిన పట్టించుకోలేదని,

తరువాయి 2లో..




### కాన్సులేట్ జనరల్ ఆఫ్ యు.ఎస్.ఎ. ప్రతినిధులతో

## జివియంసి కమిషనర్ సమావేశం



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. సృజన కాన్సులేట్ జనరల్ ఆఫ్ యు.ఎస్.ఎ. ప్రతినిధులతో గురువారం ఆమె ఛాంబర్లో జివిఎంసిలో జరుగుతున్న ప్రాజెక్టు పనులను వివరించారు. జివిఎంసిలో మురికివాడలు అభివృద్ధి చేయుచున్న విధానం, పారిశుధ్యం, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, మురుగునీరు శుద్ధి చేసే విధానం, కాపులుప్పాడలోని చెత్త నుండి విద్యుత్ తయారుచేయు విధానాన్ని, నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం, సోలార్ వ్యవస్థ, మల్టీలెవల్ కార్ పార్కింగ్, స్మార్ట్ సిటీ పనులలో భాగంగా పార్కుల ఆధునీకరణ చేయు విధానాన్ని, త్రాగు నీరు, స్మార్ట్ స్కూల్స్ అభివృద్ధి, సిటీ ఆపరేట్ సెంటర్ ద్వారా నగరంలో ట్రాఫిక్ వ్యవస్థను కంట్రోల్ చేయుట, విపత్తులను ముందుగా గుర్తించి ప్రజలకు, అధికారులకు తీసుకోవలసిన తగుజాగ్రత్తలను తెలియజేయడం, నగరంలో ప్రధాన కూడలిలో స్మార్ట్ పోల్స్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వివిధరకాల సమాచారాన్ని తెలియజేయడం తదితర అభివృద్ధి చేయు కార్యక్రమములు వారికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు(స్మార్ట్ సిటీ) వినయ్ కుమార్, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, కాన్సులేట్ జనరల్ ఆఫ్ యు.ఎస్.ఎ. ప్రతినిధులైన ఆండ్రూ ఎడ్స్ సన్, ఇమ్మాన్యుయల్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్‌సర్ వైద్యుల పోషకాహార అవగాహన ర్యాలీ




సాగర్‌నగర్ : జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా పోషకాహారం ప్రయోజనాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్ సర్) వైద్యుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక మ్డెదవలస గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. చిన్నతనం నుంచి తల్లిపాలు,బిడ్డ ఎదిగే క్రమంలో తీసుకోవలసిన సూక్ష్మ పోషకాలు, వ్యాయామం, సమతులిత ఆహారం పైన అలా తీసుకోవడం వల్ల కలిగే ప్రయ్జెజనాల పైన గ్రామంలోని వారికి వైద్య విద్యార్థులు, వైద్యులు జిమ్ సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారు. చిన్న వయస్సు నుంచి సరైన పోషకాహారం లభించక పోతే ఎదుగుదల మందగించడం, వ్యాధి నిరోధక శక్తి లేక తలచు వ్యాధుల బారిన పడటం వంటి సమస్యలు ఎదురవుతాయని వైద్యులు తెలిపారు. భవిష్యత్తులో కరోనా వంటి మహమ్మారిని ఎదుర్కోవాలంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిమ్ సర్ సామాజిక వైద్యవిభాగం అధిపతి డాక్టర్ నాగమణి, డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ఎల్.సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కి ఘనంగా నివాళులు




ములగాడ: 61వ వార్డ్ ప్రకాష్ నగర్ వైయస్సార్ సిపి కార్యాలయము నందు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంత వైకాపా ఇన్చార్జ్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా కలిదిండి బద్రీనాథ్ , సుదా, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, పిలక రాము, బాలు, అప్పల రెడ్డి, నూకరాజు, విజయ్, పాండు, సోను, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువ లేవని, అటువంటి మహా నేత ఆశయ సాధన కు మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పారిశ్రామిక ప్రాంత వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

## పార్కు అభివృద్ధి పనులు పరిశీలించిన జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ వేణు గోపాల్ 8వ జోన్ 96 వార్డు పరిధి చిన్నముషిడివాడలోని సత్యా నగర్ లో ఉన్న పార్కును ఉద్యానశాఖ సహాయ సంచాలకులు ఎం. దామోదరరావుతో కలసి పర్యటించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.1.50కోట్లతో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు అభివృద్ధిలో భాగంగా 95 శాతం ఇంజినీరింగు పనులు, 85 శాతం గ్రీనరీ పనులు పూర్తి అయ్యాయని, పార్కును ప్రజలు నిత్యం సందర్శించే విధంగా ఆకర్షణీయంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, సందర్శకులు కూర్చొనుటకు బెంచీలు, త్రాగునీరు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేయడమైనదని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, 10 రోజులలో పార్కును

ప్రజలకు అందుబాటులోనికి తీసుకువస్తామని తెలిపారు. అక్కడ ఉన్న ప్రజలు కూడా ఈ పర్యవేక్షణ లో పాల్గొన్నారు.

## బధిర అభ్యర్థులకు ఏపివిసిసి ద్వారా టచ్ ఫోన్లు

శ్రీకాకుళం : బధిర అభ్యర్థులకు ఎపివిసిసి ద్వారా టచ్ ఫోన్లు ఉచితంగా సరఫరా చేయబడునని విభిన్న ప్రతిభావంతుల శాఖ హాయ సంచాలకులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలో గల 18 సంవత్సరములు నిండి 40 సంవత్సరములు లోపు ఉన్న 10వ తరగతి మరియు ఆపై తరగతులు చదువుకున్న చదువుచున్న బధిర అభ్యర్థులకు APVCC ద్వారా టచ్ ఫోన్ ఉచితముగా సరఫరా చేయబడునని ఆ ప్రకటనలో తెలిపారు. ధృవ పత్రములు ఆన్ లైన్ లో apdascac.ap.gov.in అనే వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోనవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

దరఖాస్తు చేసిన వారు సదరం (వైద్యధృవ పత్రము 40 శాతము ఆపై బడి ఉండవలెను), ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, Sign language Certificate (ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఉన్న ఆడియోలజిస్ట్ ద్వారా), 10వ తరగతి మరియు ఆ పై తరగతులు చదువుకున్న సర్టిఫికేట్లు జతచేయవలసినదిగా ఆ ప్రకటనలో వివరించారు. అప్లోడ్ చేసిన తదుపరి ఆన్ లైన్ రశీదుతో పాటు ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తును జత చేసి సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ, శ్రీకాకుళం కార్యాలయంనకు (Hard Copy) పోస్టు ద్వారా గానీ, కార్యాలయ పని వేళల్లో అందజేయ వలసినదిగా తెలిపారు. జిల్లాలో గల అర్హులైన బధిరులు అభ్యర్థులు ఈ అవకాశము సద్వినియోగము చేసుకోవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు. కార్యాలయము Mail Address addwskim@gamil.com పంపవలసినదిగా పూర్తి వివరములకు సహాయ సంచాలకులు వారి కార్యాలయము పోన్ నెం. 08942 240519 కు సంప్రదించవలసినదిగా ఆ ప్రకటనలో తెలిపారు.

## సేవనగర్ లో అన్నసమారాధన



మధురవాడ : మహావిశాఖ జోన్ 2 పరిధి 6 వ వార్డు లో గల సేవ నగర్ లో అవంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆరో వార్డు కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక, అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై మధురవాడ సేవ నగర్ లో సుమారు వెయ్యి మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎందరికో ఆదర్శం అని వారి అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు.

మానవ సేవే మాధవ సేవని అందులో భాగంగానే సుమారు 1000 మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు

## త్వరలోనే విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం



మధురవాడ : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జోన్ 2 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం లక్ష్మీ వాణి పాలెం గ్రామంలో లో విద్యుత్ సమస్యలపై పీఎం పాలెం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ కుమార్ గురువారం సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ మంత్రి అవంతి ఆదేశాల మేరకు లక్ష్మీ వాణి పాలెం గ్రామం లో సింగిల్ ఫేస్ లైన్ ని త్రీఫేస్ లైన్ గా పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నామని, అందుకు అనుగుణంగా స్థానికులతో మాట్లాడి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. దీనికి సంబంధించి నివేదికను పై అధికారులకు పంపి త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ పర్యటనలో సబ్ ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రంపాలెంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



మధురవాడ : దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా చంద్రంపాలెం బాపూజీ కళామందిర్ వద్ద పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో గురువారం వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన రైతులకు అందించిన ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ, మొదలగు పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు, అయన బాటలోనే తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తూ వైయస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మఖ్య అతిథిగా 7వ వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పిళ్లా కృష్ణంనాయుడు, పి.వి.జి.అప్పారావు, బి.లక్ష్మణరావు, పీస రామారావు, , పిళ్లా అప్పన్న, జగుపిల్లి నరేష్, M.V రమణమూర్తి, అల్లాడ లింగేశ్వరరావు, బి.పాపారావు, బంగారు ప్రకాష్, పి.అప్పన్న, పిళ్లా రాము పాత్రుడు, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, పిళ్లా సురేష్, పి.గోపి, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోని పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

అమరావతి: ఏపీలోని పరిశ్రమలకు ప్రోత్సాహకాలు సీఎం జగన్ నేడు విడుదల చేయనున్నారు. ఎంఎస్ఎమ్ఈ, స్పిన్నింగ్ మిల్లులు, టెక్స్టైల్‌కు ప్రోత్సాహకాలు అందజేయనున్నారు. కరోనా కష్టకాలంలో ఎంఎస్ఎమ్ఈలను ఏపీ ప్రభుత్వం ఆదుకున్న సంగతి తెలిసిందే. కాగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలతో ఏపీలో పారిశ్రామికాభివృద్ధి మరింత బలోపేతం కానుంది. ఇప్పటికే పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం తొలి విడత నిధులు విడుదల చేసింది. రెండో విడత నిధులను సీఎం జగన్ శుక్రవారం విడుదల చేయనున్నారు.

మొదటి పేజీ తరువాయి

# మనసున్న మహారాజు వైఎస్ఆర్



**దృష్టిలో పెట్టుకొని ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.**

- పార్టీకోసం కష్టించే ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

వైకాపా అదికారంలోని వచ్చి రెండున్నరేళ్లు దాటిందని ఈ రెండున్నరేళ్లలో పార్టీ కోసం కష్టపడ్డ వారందరికీ న్యాయం చేయగలిగామని అయితే తెలిసో తెలియక ఎవ్వరికైనా తగు ప్రాధాన్యత కల్పించలేకపోతే రానున్న కాలంలో వారికి తప్పక న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి గారికి మరో 25 ఎళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి అప్పగించిన భాద్యతనే చిత్తశుద్దితో నిర్వహిస్తున్నాను, డబ్బు, భూమలపట్లగత ఎటువంటి వ్యామోహమూ లేదు

ఉత్తరాంధ్ర జిల్లాలను బాధ్యత వహించాలని ఆ జిల్లాలను అభివృద్ది చెందే దిశగా ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతనే త్రికరణ శుద్దితో నిర్వహిస్తున్నానని, కొంత మంది ఆరోపిస్తున్నట్లుగా తనకు ఇక్కడి భూములుపట్లగాని లేక డబ్బుసంపాదించాలన్న వ్యామోహం గానీ లేదని భగవంతుడి సాక్షిగా తనకు లేదని స్పష్టం చేసారు. ప్రభుత్వ భూములు పెదవారికి చెందాలే తప్ప నాయకులకు కాదన్నదే తన తాపత్రయం అని అన్నారు. ప్రతి పక్షపార్టీకి చెందిన నాయకులనే కాక స్వంత పార్టీకి చెందిన నాయకులు ఆక్రమంచుకున్న భూమికి కూడా ప్రబుత్వానికి తిరిగి అప్పగించే విధంగా చర్యలు చేపట్టామని గుర్తుచేసారు. తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తావాలని ప్రజలు గుర్తించాలని, తాను హెదరాబాద్ లో నివాసం ఉంటున్న ఇల్లు కూడా అద్దె ఇల్లేనని అన్నారు. తనపేరు చెప్పి ఎవ్వరైనా భూఆక్రమణలుగానీ, షెటిల్ మెంటులు చేసినట్లైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే రెండె టోల్ ఫ్రీ నంబర్ ను ప్రజలందనికీ అందుబాటు ఉంచుతానని, ప్రజలు గాని, నాయకులు గానీ ఆనంబర్లకు పిర్యాదు చేయవచ్చని, ఎంక్వయిరీ చేసి ఎంతటివారైనా చట్టపరమైన కఠిన తీసుకోడానికి వెనకాడనని పేర్కొన్నారు. విశాఖపట్నంలో తన పేరుమీద గానీ , తన కుటుంబ సబ్యులు పేరుమీదగానీ ఎటవంటి భూమీ లేదని భవిష్యత్ లో ఉండబోదని స్పష్టం చేసారు. తన కుటుంబంలో తనతో పాటు తన భార్య, తనతల్లి మాత్రమే ఉన్నారని ధనార్జన పట్ల ఎటువంటి వ్యామోహమూ లేదని మరోమారు స్పష్టం చేసారు. తనపేరుతో అధికారులకు ప్రలోభ పెట్టినా, అక్రమాలకు పాల్పడినా పోలీసువారి సహకారంతో కఠిన చర్యలు తీసుకోబతాయని మరో మారు హెచ్చరించారు. విశాఖపట్నం అబివృద్ది మాత్రమే తన ధ్యేయమని తనపై వస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని ప్రజలను కోరారు. తాను భవిష్యత్ లో విశాఖపట్నంలో స్థారపడాలని యోచిస్తున్నానని , భీమిలి వద్ద చిన్న వ్యవసాయ క్షేత్రం కొనుగోలు చేసి శేష జీవితం గడపాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ ఎంవివి సత్యన్నారాయణ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, విఎం ఆర్ డీఏ చైర్ పర్సన్ అక్రమాని విజయనిర్మల, వైకాపా నగర పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ ల చైర్మెన్ లు, డైరెక్టర్లు, జివిఎంసి కార్పొరేటర్ లు, వైకాపా నేతలు, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు యూనిఫారాలు అందజేశారు.



## వైఎస్సార్ ఆచరణలో నుంచి ఓ మహావృక్షం పెరిగింది

నుంచి ఓ మహావృక్షం పెరిగిందన్నారు. నాన్న వేసిన అడుగుకి పదడుగులు వైఎస్ జగన్ వేశారన్నారు. వైఎస్సార్ ఆశయాలకు శాశ్వత ముద్ర ఉండేలా వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను బలోపేతం చేస్తూ ఆయన అడుగులో అడుగు వేద్దామని పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు

తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు పంపించి,ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను పుచ్చు కోవాలన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బి సత్యవతి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షలకు పైగా ఇల్లులేని నిరుపేద మహిళలకు గృహ నిర్మాణాలను అందిస్తున్నారన్నారు.ఈ ఘనత ఆయన కొక్కరికే దక్కుతుందన్నారు. చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రోలుగుంట , కొండపాలెం గ్రామాలకు చెందిన 75 మంది అర్హులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. లబ్ధి దారులు,అధికారుల సమన్వయం తో ఆరు నెలల్లో నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో ఆర్ గోవిందరావు, రోలుగుంట తాసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చాం

మరి ఇప్పుడు అదే టీడీపీ శ్రేణులు దిశ చట్టాన్ని అవహేళన చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ చట్టం ద్వారా ఏడు రోజుల్లోనే ఛార్జ్ షీట్ వేస్తున్నారని, ఇప్పటికీ ఆ విధంగా 1500 కేసుల్లో 7రోజుల్లో ఛార్జిషీటు వేశామన్నారు. మహిళా రక్షణ కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని వ్యాఖ్యానించారు. దిశ చట్టాన్ని రాజకీయ లబ్ది కోసం వాడుకోవద్దని, ఏదైనా ఘటన జరగగానే దాన్ని మానవతా దృక్పథంతో చూడకుండా కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

### మహానేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి

# పూలమాల వేసి నివాళులర్పించిన

### 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు



విశాఖపట్నం : దివంగత ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారు 12వ వర్ధంతి సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ రాజ శేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన 29 వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతీ నిరుపేద హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే మహనేత, ఆరోగ్యశ్రీ, పావలా వడ్డీ, ఉచిత కార్పొరేట్ విద్య, ఫీజు రీయింబర్సు మెంట్ వంటి మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు అమలు చేసిన మహోన్నతమైన వ్యక్తి వై.యస్.రాజశేఖర్ రెడ్డిని హర్షం వ్యక్తం చేశారు. పేదవాడి ప్రాణానికి మరో ప్రాణం అయిన రాష్ట్ర ప్రజల గుండె గుడిలో కొలువైన మరుపురాని మహనేత డా'' శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారని సరిగ్గా అదే స్ఫూర్తితో తండ్రి కి తగ్గ తనయుడిగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరి పాలన సాగిస్తున్నందుకు సీఎం కి హృదయ పూర్వక కృతజ్ఞతలు, పాదాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వార్డ్ ,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కండిపల్లి సతీష్, చోల్లంగి శేఖర్, పల్లా రాధ లక్ష్మీ,బుల్లెట్ రవి,ఉమామహేష్, డొప్ప సూరి, కిలాని వెంకటేష్,సారిపల్లి వెంకట రమణ, నడిపూరి రాజు,కట్టా శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని ముగింపు వేడుకులు



పరవాడ : బొట్టవాణిపాలెం గ్రామం లో శ్రీ కృష్ణష్టామి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా భక్తులు అందరూ పాల్గోనీ ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, మండల సోషల్ మీడియా ఇంచార్జి పల్లా గోవింధ్, రావాడ ఎంపీటీసీ అభ్యర్థి బంధం నాగేశ్వరరావు, రావాడ మాజీ ఎంపీటీసీ కావలి రాజు, సారిపల్లి మహాలక్ష్మి నాయుడు, దాలి బోయిన సంజీవరావు బబీజేపీ నాయకులు, మొల్లి వెంకటరావు బ8వార్డ్ మెంబెర్, వియ్యపు సూర్యచంద్ర, దాసరి రమణ, మొల్లి ఆనంద్, జోగా సంజయ్, కారుకొండ మహేష్,కారుకొండ రాజు, దాలిబోయిన రఘు, పల్లా నాగార్జున, సీర నగేష్,వియ్యపు నాయుడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏటీఎంలోని నగదును చోరీ యత్నించిన దొంగ అరెస్టు..

### - మూడు గంటల్లో చేధించిన క్రైమ్ పోలీసులు.. - వివరాలు వెల్లడించిన డిసిపి సురేష్ బాబు



కంచరపాలెం : ఏటీఎం లోకి చొరబడి మిషన్ ను తెరవడానికి ప్రయత్నించిన ఓ దొంగను కేవలం మూడు గంటల్లోనే క్రైమ్ పోలీసులు పట్టుకుని శభాష్ అనిపించు కున్నారు. ఈ సందర్భంగా నగరంలోని సిసిఎస్ పోలీస్ స్టేషన్లో గురువారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను క్రైమ్ డిసిపి వి సురేష్ బాబు వెల్లడించారు.నగరంలోని సత్యం జంక్షన్ నుండి సమీపంలోని ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లే రహదారి పక్కన గల ఎస్బిఐ ఏటీఎం సెంటర్లోకి ఈనెల 1న అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తి చొరబడి బలవంతంగా ఏటీఎం మిషన్ ను తెరవడానికి ప్రయత్నించి, అందులోని నగదును కాజేయడానికి ప్రయత్నించినట్లు గురువారం ఉదయం బ్యాంకు మేనేజర్ బీమా కుమార్ ద్వారకా క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసిఎస్ ఏసిపీ శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ద్వారక క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్సై పి. శివ బృందం రంగంలోకి దిగి సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా కేవలం మూడు గంటల సమయంలో నిందితుడు పల్లికల శివ (27)గా గుర్తించారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్టు సురేష్ బాబు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపించిన ఏసీపి శ్రావణ్ కుమార్, ఎస్సై శివను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# కొయ్యూరులో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ 50వ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి రోజా ఇంటి దగ్గర నుండి బైక్ ర్యాలీపై మర్రివాడ చేరుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాగిన బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. పింఛన్లు మూడు వేలు ఇస్తానని చెప్పి, 24 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కేవలం 250 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. నిత్యావసర సరుకులు నాటికి నేటికీ ధరలు ఎంత విపరీతంగా పెంచారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ముందుగా బిజెపి పార్టీ నాయకులు లోకుల గాంధీకి నివాళులు అర్పించారు. అనతరం కేక్ కట్ చేశారు. నిరుపేదలకు చీరలు పంపిణి చేశారు. జనసెన పార్టీలో సుమారు 50 మంది యువకులు చేరారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేసే వరకు యువతంతా తనంటే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలను గృహనిర్బంధం చేసిన పోలీసులు



సబ్బవరం : రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన దిశ చట్టం లోపాలను ఎండ గట్టాలని నిరసనలకు సబ్బవరం మండలం నుంచి వెళ్లిన టీడీపీ నేత లను సబ్బవరం పోలీసులు గృహ నిర్బంధం చేయడం అమానుషం అన్యా యమని అన్నారు.

జాతీయ తెలుగు దేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు, రాష్ట్ర తెలుగు యువత అధ్య క్షుడు రామ్ చినబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన దిశ చట్టం యొక్క లోపాలను ఎండ గట్టాలని దిశ పోలీస్ స్టేషన్ దగ్గర నల్ల బెలూన్లతో నిరసన తెలపాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పార్లమెంటరీ కమిటీ తెలుగు యువత, మహిళా, టిఎన్ఎస్ఎఫ్ కలిసి చేస్తున్న కార్యక్రమంలో, అనకా పల్లి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు పిబివిఎస్ఎన్.రాజు (బుచ్చిరాజు)ను, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్ల తాతారావు ను గురువారం ఉదయం సబ్బవరం పోలీస్ సిబ్బంది గృహ నిర్భంధం చేశారు.

### వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో

# చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి - ఎమ్మెల్యే అధీప్‌రాజు



సబ్బవరం. సబ్బవరం మూడు రోడ్ల కూడలి లో ఉన్న ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే అదీప్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గురువారము ఎమ్మెల్యే అధీప్ రాజు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వచ్చిన వ్యక్తి అన్నారు ప్రజల కొరకు రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపెట్టారన్నారు ఉచిత విద్యుత్ విద్యార్థుల కొరకు ఫీజు రియంబర్స్మెంట్ తదితర కార్యక్రమాలు చేపట్టారన్నారు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఆయన బాటలో నడుస్తున్న అన్నారు.

అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయడానికి కార్యక్రమాలు చేస్తు న్నారన్నారు ప్రతిపక్షాల వారు దాకా ప్రసారాలు చేస్తున్నాయన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో నూటికి నూరు శాతం చేశారన్నారు నవరత్న పథకాలు అమలు చేశారన్నారు అవే కాకుండా పథకాలను అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, తుంపాల అప్పారావు ఎస్ నారాయణ మూర్తి ఎస్ ముత్యాల నాయుడు వడ్డాది అప్పలరాజు మనం అచ్చంనాయడు కాపు శెట్టి శేషుబాబు పల్ల కృష్ణ కర్రీ బాబు సబ్బవరపు సత్యనారాయణ బుజ్జి ఇతరాలు పాల్గొన్నారు మండల వైసీపీ అధ్యక్షరాలు బంతికోళ్ళ పద్మ దెడ్డం పద్మ పాల్గొన్నారు

### వైభవంగా సింహాద్రినాథుని కి

# స్వర్ణ పుష్పార్చన - నిత్య కళ్యాణం సేవలు







సింహాచలం : సింహగిరి పై వేంచేసియున్న శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో గురువారం నాడునిత్యసేవలు అయనటువంటి స్వామి కళ్యాణోత్సవం మరియు స్వర్ణపుష్పార్చన సేవలు వైదికులు వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి స్వర్ణ సంపెంగలతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు వీరికి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### కళాకారుల క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో

## బీజేపి ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ విజేతలకు ట్రోఫీ అందజేత




గాజువాక : జింక్ క్రికెట్ మైదానంలో కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్య క్రమానికి ముఖ్య అతిదిగా బీజేపి ఎమ్.ఎల్.సి, బీజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.వి.ఎన్ మాదవ్, గౌరవ అతిదిగా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్.ఎల్.సి మాదవ్ మాట్లాడుతూ మొదటి స్తానం కైవసం చేసుకున్న టీం కి అబినందనలు తెలిపి 50 వేల రూపాయల నగదు బహుమతి ట్రోఫీని అందజేసారు. కళాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మహిళా కళాకారుణిలకు కేంద్ర ప్రభుత్వ పతకం, ముద్ర లోన్లు హౌసింగ్ పర్ హాల్ పదకం ద్వారా లక్షా యాభై వేలు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని హామీ చెప్పారు. కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ విశాఖ డాన్సర్స్ అండ్ డాన్స్ మాస్టర్స్ సంఘం అధ్యక్షులు జబర్దస్త్ రమేష్ మాస్టర్ ఆద్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయని వారికి అబినందనలు తెలిపారు. అదే విదంగా బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ పీల్డర్ వంటి ప్రోత్సాహక బహుమతులు నగదు ఇచ్చారు. నిర్వాహకులు రమేష్ మాస్టర్ మాట్లాడుతూ ఈ పోటీలలో మొత్తం 16 టీంలు పాల్గొన్నాయని హైదరాబాద్ నుండి కూడ ఒక టీం వచ్చిందని మహిళా కళాకారులకు 31వ తేదీన ఆటల పోటీలు నిర్వహించామని వారికి కూడ అతిధులు చేతులమీదుగా బహుమతులు అందజేసారు. అనంతరం జనసేన అద్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకట్ లుక్స్ రాజశేఖర్ బాలు అంజలి తదితరులు పాల్గొన్నారు.

# మహెూజ్వలిత చరిత వైఎస్ఆర్‌కే సొంతం

### -మహానేతకు ఘన నివాళి

### - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్సిటీ : మహెూజ్వలిత చరిత మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డికే సొంతమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వర్సిటీలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పేదలలకు ఆరోగ్య ప్రదాతగా, రైతుల పక్షపాతిగా, అట్టడుగు వర్గాలకు విద్యా దాతగా ఆయన చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలచిపోయారన్నారు. ఆయన తనయుడు మన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సైతం తన తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణమంజరి పవార్, ఏయూఇయూ అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య ఎన్.విజయమోహన్, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, ఉద్యోగ సంఘం నాయకులు పాత్రుడు, సుబ్రహ్మణ్యం, సంతోష్, మీసాల శ్రీను, రామారావు, యాసీన్ బాబా, గణేష్ పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

## పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.



వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర పార్టీ ఇంఛార్జి వేణుంబాక విజయ సాయి రెడ్డిని నగర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలియజేసిన విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ కొండా రమాదేవి మరియు వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ.



*విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 48వ డివిజన్ లో గురువారం గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు మొత్తం వార్డులో గల విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ అధికారులను తీసుకుని ఎక్కడెక్కడ విద్యుత్ స్తంభాలు అవసరం, ఎక్కడెక్కడ విద్యుత్ ఎల్ ఇడి దీపాలు,కొత్త కనెక్షన్లు అవసరం అక్కడికి అధికారులను తీసుకుని వెళ్లి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.*

## 55వవార్డు గాంధీ నగర్లో ఉన్న పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసిన కె.కె రాజు



అక్కయ్యపాలెం : దివంగత ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ రాజశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు గాంధీ నగర్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో గాంధీ నగర్లో ఉన్న పేద ప్రజలకు వారి చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 12ఏళ్ళు అయ్యాయి అయిన ఆయన ఇప్పటికి తెలుగు వారి గుండెల్లో బ్రతికే ఉన్నారని అన్నారు. ఆధునిక చరిత్రలో ఇంతగా వ్యవస్థను ప్రభావితం చేసి కోట్లాది మంది ప్రజలు అభిమానం చూరగున్న వ్యక్తి మరొకరు లేరని,ఆయన జీవితం నేడు రాజకీయాల్లో ఎందరికో ఆదర్శంమని అన్నారు ఈ కార్యక్రమంలో 55వార్డు కార్పొరేటర్ కె.వి.యస్ శశికళ, దుప్పలపూడి శ్రీనివాసరావు, గంగామహేష్,ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, జుంజూరు గోవింద్,మధు,55వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

భీమునిపట్నం : 132 కె వి ఆనందపురం సబ్ స్టేషన్ లో మెయింటేన్స్ వర్క్ వున్నందున శుక్రవారం ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 వరకు చేపల ఉప్పాడ కాపుల ఉప్పాడ, నగరపాలెం, మంగమారిపేట తిమ్మాపురం, నిడిగట్టు, జె వి అగ్రహారం మూలకుద్దు, రేఖవానిపాలెంమరియు భీమిలి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని భీమిలి సబ్ డివిజన్ డిఇ పాలాకి శ్రీనివాసరావు తెలిపారు.

## భీమిలీ జోన్ 1, 2 వార్డ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు,పాలు,రొట్లు పంపిణీ

భీమునిపట్నం : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా 2వ వార్డు ఇంఛార్జి శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంతపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రొట్లు, పాలు, పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, వై ఎస్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ భీమిలీ జోన్ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని. పద్మావతి రామునాయుడు ఆధ్వర్యంలో తగరపువలస జంక్షన్ లో మహానేత వైఎస్ఆర్ విగ్రహాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకుపండ్లు,పాలు,రొట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అక్కరమాని.పద్మావతి రామునాయుడు మాట్లాడుతూ రాజన్న రాజ్యం రామరాజ్యం తలపించే విధంగా పరిపాలన చేశారని కొనియాడారు, మహానేత భౌతికంగా మన మధ్యలేకపోయిన అయిన పెట్టిన అటువంటి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడు గుండెచప్పుడు లో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. .ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గూపిల్ల.ప్రసాద్,సీనియర్ నాయకులు రంగూరి.రాంబాబు ,రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన.రాము,మాజీ కౌన్సిలర్ లు ఉప్పాడ. నాగేశ్వరరావు,జీ.వి రమణ, ఎల్లపు.సత్యరావు,పట్టణ ఎస్సీ సెల్ ఆధ్యక్షుడు పందిరి.విజయకుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదముషిడివాడ సచివాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సిఇఒ నాగార్జునసాగర్



పరవాడఃజిల్లాపరిషత్ సిఇఒ వి.నాగార్జున సాగర్ గురువారం పరవాడ మండ లము లో పెద ముషిడివాడ గ్రామ సచి వాలయను సందర్శించారు. రికార్డులు పరిశీలించి సిబ్బందియొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరము గ్రామములో నిర్మాణములో ఉన్న వెల్నెస్ అర్ బికె, సచివాలయం భవనములు పరిశీలించారు. తదుపరి కొవిడ్ వెక్షినేషన్ వివరములు పరిశీలించారు.అనంతరము పరవాడ మండల పరిషత్ కార్యాలయం సందర్శించి వివిధ పదకములప్రగతి పై అరాతీసారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ హేమసుందర్, ఇఒఅర్ డి పద్మజ ,అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, మండల ఇంజినీరింగ్ అధికారి, పిహెచ్‌సి పరవాడ డాక్టర్ రంజీత్ తదితరులు పాల్గొన్నారు.



17 వార్డు పెదవాల్తేరు దలై వారి వీధిలో, 17వ వార్డు పార్టీ కార్యాలయంలో గురువారం దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా మన కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు మహానేత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు అందరు కూడా పాల్గొనడం జరిగింది.

### పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**డి.గొందురులో నిర్వహించిన పోషకాహార వారోత్సవాల్లో సర్పంచ్ సీదరి రాంబాబు**



పాడేరు : పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని డి. గొందురు పంచాయత్ సర్పంచ్ సీదరి రాంబాబు అన్నారు. మండలంలోని డి.గొందురు సెక్టార్ లో బుధవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలు బాలింతలకు పోషకా హార విలువలు పై అవగాహన కల్పించారు.

# మెగా వైద్య శిబిరం



అనంతగిరి : అనంతగిరి మండలంలోని కొత్తూరు పంచాయతీ దంశరాయి గ్రామంలో మెగా వైద్య శిబిరం అనంతగిరి ఎస్ ఐ ,కరక రాము ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, Action in distress సంస్థలను సహకారంతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాము మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలను తప్పక పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలన్నారు.

మలేరియా, డెంగ్యూ, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే వైద్య శిబిరం ఏర్పాటు సహకారం అందించిన సంస్థ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. యోబు, C. R. D. S. డైరెక్టర్. డాక్టర్ రవి ప్రసాద్. నిరీక్షణ ట్రస్ట్ , వరప్రసాద్. కొత్తూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైెస్ రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి కార్యక్రమం



గాజువాక : 87వ వార్డ్ వైస్సార్సీపీ ప్రధాన కార్యలయం లో 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో దివంగత మహా నేత, మాజీ ముఖ్య మంత్రి, డాక్టర్ వైెస్ రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవానరెడ్డి పాల్గొని వై ఎస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు, వికలాంగులకు,మహిళలకు చీరలు, రొట్టలు, పండ్లు సుమారు 150 మందికి పంపిణి చేసారు. అనంతరం దేవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిదేనని ఉక్కు నిర్వశితులు దీర్ఘ కాళికా సమస్య ఆర్ నెంబర్ మార్పిడి చేసి వేలాదిమంది నిర్వసితులకు ఉద్యోగల వచ్చినట్టు చేసిన ఘనత ఆయనదే అని అన్నారు. నిర్వశితుల కాలనీలో జె ఎన్ యు ఎం ఆర్ నిధులు విడుదల చేసి కాలనీలా అభివృద్ధి కి కృషి చేసిన ఘనత రాజేశేఖర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీనివాస, దుగ్గపు దానప్పలు,గాలి ఆనంద్, మార్పు శేషు, బొండా గోవిందరాజులు, అప్పడు, బలిరెడ్డి నాగేశ్వరావు, గుట్టల శ్రీను, జాజుల శ్రీను,ప్రగడ గోవిందరాజులు, పోలిశెట్టి శ్రీను, పోలిశెట్టి సత్యనారాయణ, జి చిన్న అప్పన్న,ఏ. నూకరాజు, జి అప్పన్న, డి బ్రహ్మం, ప్రగడ శంకరరావు, ప్రగడ రాము, పూడి ఆనంద్, మార్పు గోవిందా, గాలి నూకరాజు, సుబ్బవరపు బుజ్జి, సబ్బవరపు ఈశ్వర్రావు, ప్రసాద్, మహేష్, సత్యనారాయణ, బులెట్ రమణ అధిక సంఖ్య లో వృద్ధులు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు, బూట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పంగి పాండురంగ స్వామి



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ గానెడ స్కూల్లో విద్యార్థులకు దారెలా సర్పంచ్ పాండురంగ స్వామి బ్యాగులు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లా డుతూ విద్యార్థులందరూ రోజు బడికి రావాలని బాగా చదవాలని ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని స్కూల్ బిల్డింగ్ కారిపోతుంది అని అలాగే స్కూల్ కాంపౌండ్ వాల్ లేదని ఇది అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని విద్యార్థులకు సర్పంచ్ పాండురంగస్వామి హామీ ఇచ్చారు.

# సింహాద్రినాథుని అన్న ప్రసాదానికి లక్ష విరాళం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి నిత్యాన్న దానానికి విశాఖపట్నం కృష్ణా కాలేజ్ రోడ్ కు చెందిన కందూరి శ్రీరామకృష్ణారావు లక్ష రూపాయలు విరాళ మిచ్చారు. ఈమేరకు పీఆర్వో ఆఫీసులోని డొనేషన్ల కౌంటర్ లో చెక్ అందించారు. తన పేరుతో సెప్టెంబర్ 29న స్వామివారి సన్నిధిలో అన్నదానం చేయాలని కోరారు. గతంలోనూ తాను 50 వేలు డొనేషన్ ఇచ్చానని స్వామివారి కృపతో కోరిన కోర్కెలన్నీ తీరుతున్నాయని కందూరి శ్రీరామకృష్ణారావు తెలిపారు. వీరికి దేవస్థానం అధికారులు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు



విశాఖపట్నం : పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ పరిధిలో అర్బన్-2 ప్రాజెక్టు - లలితా చాకలి గెడ్డ అంగన్వాడీ సెంటరు నందు లబ్ధిదారులకు వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్స్ అందించడం జరిగింది.

ఆ ఆహారంను గర్భిణీలు, బాలింతలు తీసుకోవడం వలన వాళ్ళకు అందినటువంటి పోషక విలువలు గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జి.నాగలక్ష్మి, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లల్లోనే వినాయకచవితి వేడుకలు

## ఎస్ఐ ఉపేంద్ర



అచ్యుతాపురం : కోవిడ్ మూడో దశ దృష్ట్యా ఈ ఏడాది కూడ వినాయకచవితి వేడుకలు, దసరా వేడుకలు, ఇతర మత ప్రార్థనలు ఇళ్లల్లోనే జరుపుకునేలా ప్రజలకు, ఉత్సవ కమిటి వాళ్లకు సచివాలయ పోలీసులు అవగాహన కలిపించాలని ఎస్ఐ ఉపేంద్ర అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో మండలంలో గల గ్రామ సచివాలయ పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వీధి కూడలిలో, బహిరంగ ప్రదేశా లలో విగ్రహప్రతిష్ఠ చేయ కుండా, పండుగ వేడుకలు ఇళ్లల్లోనే జరుపుకోవాలన్నారు. ఎవరైన వినాయక ప్రతిమలు ప్రతిష్టించిన, ఊరేగించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ సచివాలయ పోలీసులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



కంచరపాలెం : పౌష్టికాహారం తోనే సంపుర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓ రమణ కుమారి పేర్కొన్నారు. ఈ మేరకు పోషణ సంబరాల్లో బాగంగా జేపి నగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహారం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటలు, ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు, పప్పు దినుసులు ప్రదర్శన లో పెట్టారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమణ కుమారి మాట్లడుతూ ముఖ్యంగా .....

గర్భిణీ, బాలింత లకు నిత్యం పౌష్టికాహారం అందించడం ద్వార పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యం గా ఉంటా రాని అన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలు, గర్భిణీ, బాలింతల చేత ప్రతిజ్ఞ చేయించారు. .కార్యక్రమంలో ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సెక్టార్ -2 సూపర్ వైజర్ మానస, అంగన్వాడీ టీచర్లు , సచివాలయం ఎం .ఎస్ .కె లు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



సిరివాడ, గుడివాడ, ఉలిమేశ్వరం, చెదలాడ, పులిమేరు, గోరింట గ్రామంలో మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి, మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ చదవులూరి దొరబాబు, గ్రామా సర్పంచ్‌లు, గ్రామ నాయకులు తదితరులు.

# వాడవాడలా వైయస్సార్ కు ఘన నివాళి



వెంకన్నపాలెం లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళు లర్పిస్తున్న శరగడం సిమ్మి నాయుడు, వైసిపి అభిమానులు

చోడవరం : దివంగత నేత, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చోడవరం పట్టణంతోపాటు, మండలంలోని పలు గ్రామాల్లో వైయస్‌ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. చోడవరం కొత్తూరు జంక్షన్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా పూల దండలు వేసి నివాళులర్పించారు. వెంకన్నపాలెం జంక్షన్ లో గల వైయస్‌ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. వై సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సిమ్మి నాయుడు యువసేన తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న భక్తులకు కొత్త వెసులుబాటు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు శ్రావణమాసం సందర్భంగా దర్శనం టికెట్ల విషయంలో సరికొత్త వెసులుబాటు కల్పించారు ఈఓ సూర్యకళ. కొత్తగా పెళ్లైన జంటలు దంపతులెవరైనా మూడు వందల రూపాయలు (రూ.300) టికెట్ తీసుకుంటే వీఐపీ లైన్ లో గర్భగుడి దర్శనం కల్పిస్తామని ఆమె తెలిపారు. ఒక టికెట్ పై(ఇద్దరు) జంటగా కలిసి శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారిని దర్శించుకోవచ్చన్నారామె. ఇందుకోసం ఎవరి రిఫరెన్సులు రికమెండేషన్లు అవసరం లేదని ఒక్క వీఐపీ టికెట్ పై భార్య భర్తలకు దర్శనం కల్పిస్తామన్నారామె.

# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,116/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన యెలిశెట్టి.రవితేజ మరియు కొండలరావు లు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో సెప్టెంబర్ 13వ తేదీన యెలిశెట్టి.సత్యనారాయణ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినందించారు.

# సంక్షేమ ప్రదాత వైఎస్ఆర్

## - మహానేతకు ఘన నివాళి

## - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఉద్యోగులకు భోజనం వడ్డిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూ : రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని చేరువ చేసిన వ్యక్తిగా మహానేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ సానిటరీ, బ్యూటిఫికేషన్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా వై.ఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్వయంగా పలువురికి భోజనం వడ్డించారు. ప్రాంగణంలో మెక్కలు నాటారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణమంజరి పవార్, డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య ఎన్.విజయమోహన్, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజన్న నిన్ను మరువలేము

## - 76వ వార్డులో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు



గాజువాక : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా 76 వ వార్డు పెదగంట్యాడలో వైకాపా సీనియర్ నాయుకుడు

మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో ఎంకేఎన్ మూర్తి అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు మంత్రి రాజశేఖర్,గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ బౌతికంగా దూరమై 12 ఏళ్ళు అయిన ప్రతి తెలుగోడి గుండెల్లో ఆ నిండైనా రూపం దైవంలా కనిపిస్తుందని తెలుగు నేల మీద ఎవరూ చెరపలేని నిఖార్సయిన చెరగని సంతకం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డని,తెలుగువారి హృదయాల్లో వైఎస్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2019 ఘన విజయం సాధించిన వైఎస్సార్ తనయుడు వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే ప్రజా రంజక పాలన సాగిస్తూతున్నారని, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ నవరత్నాలను ప్రజలకు చేరువ చేస్తున్నారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల నాయకులు గొందేశి సత్యరావు,గంట్యాడ గురుమూర్తి,ఎం పెంటా రావు,ఎండా కృష్ణ,కులుకూరి శ్రీనివాస్,జి నాగిరెడ్డి, జివి రమణ రెడ్డి,ఎం లక్ష్మీపతి,పల్లం గోపి,ఎల్లాజి రావు.ఐ సోమునాయుడు,శిర చిన్నారవు,ఎండా ఆదినారాయణ,శిలుకుశివ,జి శ్రీను, జి.తాతారావు, బైరెడ్డి, ఎం.మూర్తి ,శిర దేముడు, గంగవరం గోపి,పంతం అప్పలరాజు, చెల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ



కొయ్యూరు : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 50వ పుట్టిన రోజు సందర్భంగా కొయ్యూరు మండలం మర్రివాడ గ్రామంలో బంగారం భార్గవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు లోకులగాంధీ మృతికి ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 25 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగిన బుజ్జిబాబు, గూడెపు లక్ష్మణ్, లూసా సాయి, సెగ్గె భవన సాయి, జ్యోతి, గోకిరి శ్రీనపు, రాజేష్, ఎన్.శ్రీనుబాబు, సిద్దూ, నాగేష్, రమేష్, సంజీవ్, సాగిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ నిరసన

పెద్దాపురం : సంక్షేమ బోర్డు పదకాలను కొనసాగిం చాలని, పెండింగ్‌క్లెమ్‌లు విడుదల చేయాలని, కరోనాతో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ ఎపి బిల్డింగ్ అధర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియ) పిలుపు మేరకు పెద్దాపురం కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులను జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్ఆర్ పార్టీ నట్టేట్లో ముంచేసిందని అన్నారు. రాష్ట్రంలో 22 లక్షల మంది సంక్షేమ బోర్డులో పేర్లు నమ్మెదు చేసుకున్నారని అన్నారు. దాదాపుగా 3 సంవత్సరాల నుండి ఒక పైసా కూడా భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వలేదని గుర్తు చేసారు. యాక్సిడెంట్ క్లెమ్, డెలివరీ కి ఇచ్చే డబ్బులు, ఆడపిల్ల వివాహాలకు ఇచ్చే డబ్బులు ప్రభుత్వం తన దగ్గర పెట్టుకుందని అన్నారు. జిల్లాలో 5 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్రం మ్మెత్తం 500 కోట్ల వరకూ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు దాదాపుగా 2 వేల కోట్లు ఉన్నాయని దానిని ఒక్కొక్కటిగా వాడేసే ప్రయత్నం జగన్ చేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రమాధాలకు గురౌతున్న భవననిర్మాణ కార్మికులను ఆదుకొనే పని చేయ్యడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి మోసాని ప్రతి భవన నిర్మాణ కార్మికుని దృష్టికి తీసుకు వెళ్ళతామని చెప్పారు. 1 వ తేదీ నుండి 6 వ తేదీ వరకూ అన్ని సచివాలయాల ముందు దర్నాలు నిర్వహించి వినతిపత్రాలు ఇస్తామని అన్నారు. అలాగే అక్టోబర్1వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి గంగ, లంకా చంటి, జె సూర్యనారాయణ, కోటిబాబు, పోతాబత్తుల చంటి, షేక్ ఇస్మాయిల్,దుర్గా ప్రసాద్, బుసారి శ్రీను, బాషా సిఐటియు నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.






డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి 12వ వర్థంతి కార్యక్రమం దొండపర్తి గ్రామంలో 27వవార్డులో ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ పుక్కళ్ళ చిరంజీవి, చుక్కా యాదగిరిరెడ్డి, పులి గోవింద్ రెడ్డి, కుప్పిలి కోటిరెడ్డి, తోణంగి శ్రీనివాస్‌రెడ్డి, పాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

# నిరుపేదలు పాలిట అరాధ్య దైవం మహనేత వైయస్అర్

## వైయస్అర్ వర్ధంతి వేడుకల్లో శ్రీనువాస్



పరవాడ : పరవాడ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి మహానేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి వేడుకులు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద గల వై.ఎస్. రాజ్ శేఖర్ రెడ్డి విగ్రహానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు హజరై అయన చేతులు మీదగా పులా మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో తీసుకొని రావటానికి శాయశక్తులా కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు, రైతులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా చేశారని వైద్యం కోసం పేదవాడు ఇల్లు గుల్ల చేసుకొనే సమయంలో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించిన మహనీయుడు, ప్రాణదాత అని, నీటికోసం ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నీటిని వృధా చేయకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతులకు పంటలకు నీరు అందజేయటం ఉచిత విద్యుత్ ఇచ్చిన మహానేత అని జిల్లాల పట్టణాల గ్రామాలకు త్రాగునీరు అందించడంతో పాటు ఫీజు రీయింబర్స్మెంట్, 108 వాహనాలను ప్రజల అవసరాలకు ఏర్పాటు చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు,రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి గొర్లి గోపి, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను , పెద ముసిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, ఎం.పి.టి.సి అభ్యర్థులు బంధం నాగేశ్వరావు, ఆర్జిల్లి దేవి రవి,నందవరపు శ్రీను , గొర్లి వరలక్మి ఎరుకు నాయుడు, వై.సి.పి నాయకులు కుంద్రపు తాతజి , పైల సత్య నారాయణ(బొబ్బిలి), బొద్దపు చిన్నారవు, పల్లా గోవింద్, బొద్దపు రమణ,ముత్యాల రావు, బుగిడి గోవింద్, పొలిరెడ్డి అప్పారావు, పొలిరెడ్డి వెంకట రావు, పరవాడ 9 వ వార్డు మెంబెర్ గండి ఈశ్వరరావు, 5 వ వార్డు మెంబర్ పోతల అప్పలనాయుడు,8వ వార్డు మెంబర్ పైల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు బియ్యం దుప్పట్లు పంపిణీ



కంచరపాలెం : జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మాధవధార వైసీపీ వార్డు కార్యాలయంలో 50 వ వార్డు కార్పొరేటర్ వావిల పల్లి ప్రసాద్ అధ్వర్యంలో దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి గురువారం నిర్వహించారు .ఈమేరకు వై.యస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు ఆర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారందరి హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయేలా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేసిన మహానేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు . అలాగే నమ్ముకున్న జనం కోసం ఎంతదూరమైన పోరాడే తత్వం గల నాయకుడు అదే స్ఫూర్తితో ఆయన కుమారుడు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తున్నారని గుర్తుచేశారు.అనంతరం వికలాంగులకు వృద్దులకు 50 వ వార్డు సీనియర్ నాయకురాలు మాసిన లక్ష్మీ సౌజన్యంతో బియ్యం ప్యాకెట్లు , దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పప్పల సునీత, బగాది విజయ్ , పైడి కృష్ణారావు మాస్టారు, కూర్మా రావు గారు, చిన్నమనాయుడు, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ వర్ధంతి కి సమయానికి హాజరు కాని వైసీపీ నాయకులు

### విస్మయాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, చైర్ పర్సన్, మాజీ వైస్ చైర్మన్, జియన్ఆర్

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి 12 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ నర్సీపట్నం తహసిల్దార్ కార్యాలయం వద్ద దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల తెలుగు ప్రజలు ఈ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకుంటారని అన్నారు. ఆనాడు ప్రజాసంకల్పయాత్ర ద్వారా 1475 కిలోమీటర్లమేర చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేసి ఆ సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజల అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని కొనియాడారు.

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను, పింఛన్లను,ఇళ్లను పట్టాలను అందించారని అన్నారు.ముఖ్యంగా 108,ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ యింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టారని అన్నారు. ముఖ్యమంత్రిగా తాను పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలను పెంచకుండా పరిపాలన చేసిన ఘనత దేశ చరిత్రలో ఆయన దే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్మన్ గుడబండి ఆదిలక్ష్మి, జియన్ ఆర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కోనేటి రామకృష్ణ సర్పంచ్ చిన్న బాబు మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ కమిషనర్ కనకారావు ప్రముఖ కాంట్రాక్టర్ రాధాకృష్ణ వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఇదిలా ఉండగా చెప్పిన సమయానికి పట్టణం నుండి పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్స్ ఎవరూ హాజరు కాకపోవడంతో అక్కడకు చేరిన ఎమ్మెల్యేతో పాటు మిగతా వారు విస్మయాన్ని వ్యక్తపరిచారు.



- నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుడ బండి ఆదిలక్ష్మి తదితరులు



- నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితరులు

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న పల్లెబాట

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గొలు గొండ మండలం గాదంపాలెం, గింజర్తి, లింగంపేట గ్రామాల్లో గురువారం జగనన్న పల్లెబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జగనన్న పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నా మన్నామన్నారు. అధికారులు ప్రజల సమస్యలు వేంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అంతకు ముందు కొత్తగా నిర్మాణం పూర్తి చేసుకున్న గాదంపాలెం నుంచి తాండవ నదికి వెళ్లి గంగాదేవి గుడి వరకు రోడ్డు నిర్మాణం పనులు పరిశీలించి తారు రోడ్డును ప్రారంభిం చారు. అనంతరం లింగందొరపాలెం పంచాయితీ గింజర్తి గ్రామంలో పర్యటించి ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార కేంద్రాలలో పంపిణీ చేస్తున్న సరుకులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లింగంపేట గ్రామంలో పాఠశాలలో నాడు నేడు పనులను పూర్తయిన పాఠశాల భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, పిఆర్ డిఈ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్‌రావు, వైసిపి పార్టీ మండల సీనియర్ నాయకులు చిటికెల భాస్కర్ నాయుడు, సుర్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ లెక్కల సత్యనారాయణ, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బందల రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు, లింగంపేట సర్పంచ్ సంతోష్‌కుమార్, పలువురు మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషక విలువల ఆహారం సంపూర్ణ ఆరోగ్యం : సర్పంచ్ లక్ష్మి







అనంతగిరి : పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్న నాడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బంగారం పేట సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.గ్రామంలో గురువారం పౌష్టికాహార వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం వద్ద పౌష్టికాహార దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో పౌష్టికాహార లోపంతో చిన్నారులు బాలింతలు అనేక ఇబ్బందులు పడుతున్నారని. రక్తహీనతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి వాటిని నిరోధించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అంద చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగనవాడి ద్వారా అందే పౌష్టిక ఆహారాన్ని తీసుకొని తమ పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలిగేలా చూడాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి. విఆర్వో మానవతి. కార్యదర్శి రామస్వామి. సూపర్ వైజర్ వెంకటలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేకూర్చాలి

### - పెద్దాపురం తహశీల్దార్ శ్రీదేవి



పెద్దాపురం : ఎస్సీ ఎస్టీ సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేకూర్చాలని పెద్దాపురం తాసిల్దార్ బి.శ్రీదేవి తెలిపారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పెద్దాపురం డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి తాసిల్దార్ బి శ్రీదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి విఐపి ఫోటో కాల్ నిమిత్తం వెళ్లడంవల్ల డివిజన్ ప్రధాన కేంద్రం మండల తాసిల్దార్ గా సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి తెలిపారు. పెద్దాపురం డివిజన్లో మొత్తం ఎస్సీ ఎస్టీ సంబంధించి 76 కేసులలో ఎఫ్ఐఆర్ స్టేజ్లో 4 చార్జ్ స్టేజ్లో 41 జడ్జిమెంట్ స్టేజ్ లో 31 కేసులు ఉన్నాయని తెలిపారు ఈ సమావేశంలో మండలాల వారీగా స్టేజ్ లో ఉన్న కేసుల వివరాలను సంబంధిత మండల తాసిల్దార్ లు ఎంపీడీవోలు దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ రిలీఫ్ కింద 2019లో 76, 2020లో 71, 20 21 సంవత్సరంలో 26 మొత్తం 173 కేసులకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ కేసులో సంబంధించిన నష్టపరిహారం అందజేయడం జరిగిందని తెలిపారు . అనంతరం మండలాల వారీగా ఇప్పటివరకు వచ్చిన ఎస్సీ ఎస్టీ దరఖాస్తుల వివరాలను సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఎస్సీ ఎస్టీ కి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే లిఖితపూర్వకంగా సంబంధిత అధికారులకు అందజేయాలని చెప్పారు. ఎస్సీ ఎస్టీ సమస్యలపై సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తాసిల్దార్ గోపాలకృష్ణ, పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, కొత్తగా ఎస్సీ ఎస్టీవిజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నియోజకవర్గాల వారీగా పత్తిపాడు, పెద్దాపురం, తుని, జగ్గంపేట కు సంబంధించి దడాల బాబ్జి, బంగారు కృష్ణ, గారా శ్రీనివాస్, సిమ్ము బోతుల నూకరాజు, డివిజన్లోని తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పెద్దాపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ని గాయత్రి, ఆర్డిఓ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ రామ్ కుమార్ ఆర్ కార్యాలయం గుమస్తా శాంతి కుమారి, సూరిబాబు రెవిన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస మౌలిక వసతులను కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున



అనకాపల్లి : ఆస్పత్రులలో వైద్య చికిత్సకు వచ్చే పేషెంట్ల కు కనీస మౌలిక వసతులను కల్పించాల్సింది గా జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున వైద్యాధికారుల ను ఆదేశించారు. గురువారం అనకాపల్లి ఏరియా ఆస్పత్రి లో హాస్పిటల్ డెవలప్మెంట్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్పటల్ లో అవసరమైన లాబ్ డయాగ్నొస్టిక్ బడ్జెట్, ఎలక్ట్రిసిటీ, ఏసీ, ఆక్సిజన్ ప్లాంట్, ఇంటర్నెట్ చార్జెస్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్,రీ ప్లేస్ మెంట్ ఆఫ్ బ్యాటరీస్,వాటర్ ట్యాంక్ జెనరేటర్ మరియూ అంబులెన్స్ లు తదితర మౌలిక వసతుల కు అవసరమైన కోటిరూపాయల బడ్జెట్ కు సంబంధించి ప్రతిపాదనలను పంపిస్తే రెండు నెలల్లో మంజూరు కు చర్యలు తీసు కుంటామన్నారు. రిపేర్ లో ఉన్న అంబులెన్స్ ను వెంటనే మరమ్మత్తులను నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో ఖాళీ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు మరియూ సిబ్బంది ఖాళీల భర్తీ నిమిత్తం నివేదికను పంపించాల్సిందిగా సూపరింటెండెంట్ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలో గైనిక్ వార్డును తనిఖీ చేశారు. చికిత్స తీసుకుంటున్న గర్భిణీలతో మాట్లాడారు.ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య ఆసరా పథకం లో పేర్లను నమోదు చేసుకున్నారా లేదా అని అడిగారు. అటువంటివి ఏమీ చేయలేదని తెలుపగా, ఆరోగ్యమిత్ర ను పిలిచి ఆరోగ్యశ్రీ లోఎందుకు పేర్లను నమోదుచేయలేదని ప్రశ్నించారు.ప్రతీ వార్డులో బోర్డ్ పెట్టాలని అదేశించాము కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట తేడా వస్తె చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పార్లమెంటు సభ్యులు బి సత్యవతి మాట్లాడుతూ అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో 200 పడకలు ఉన్నప్పటికీ ప్రభుత్వ రికార్డ్ లో లేనందున కేంద్రం నుండి రావాల్సిన నిధులు మంజూరు కావడం లేదని కాబట్టి వాటికి సంబంధించిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలక్టర్ కు సూచించారు. శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి ఆస్పత్రి విశాఖ కే జీ హెచ్ కు ధీటుగా అన్ని సౌకర్యాలతో మెరుగైన వసతులను కల్పించాల్సిందిగా కలక్టర్ ను కోరారు.

ఈ సమావేశంలో ఆర్డీవో సీతారామారావు,డీ ఎం అండ్ హెచ్ వో డా. సూర్యనారాయణ, డీ సీ హెచ్ ఎస్ డా ప్రకాష్ రావు,సూపరింటెండెంట్ డా శ్రావణ్ కుమార్ తదతరులు హాజరయ్యారు.

## జనసైనికులు ఆధ్వర్యంలో అన్నదాన శిబిరం



అనంతగిరి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మండలంలో జనసైనికులు జనసేన అధినేత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బోర్ర లో అధినేత చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

## 27వ వార్డు అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులు



విశాఖపట్నం : దివంగతనేత స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజ శేఖరరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా 27వ వార్డు అధ్య క్షులు నీలాపు సర్వే శ్వర రెడ్డి ఆ ధ్వ ర్యం లో దొండపర్తి రామా లయం వద్ద ముఖ్య అతిధి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ చేతులు మీద రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి, అలానే చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం పేదలకి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కె. మధు, కె.రవీందర్ రెడ్డి, శంకర్ (రాహుల్), చీటిబోయిన శివ, అశోక్,పెద్దాడ రావణ దాసరి విజయ్, అజయ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, పాలికల సోమి నాయుడు, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## వంద మంది పేదలకు బియ్యం పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస సంతపేట కుమ్మరి వీధిలో వై ఎస్ రాజశేఖరరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా గురువారం సాయంత్రం వైసీపీ 2వ వార్డు నాయకుడు నీలాపు సురేష్ రెడ్డి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచనల మేరకు వంద మంది మహిళకు 500 కిలోల బియ్యం పంపిణీ చేశారు. వీటిని పిఎసి అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, డైరెక్టర్ చేట్ల ఎల్లయ్య రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై సి పి నాయకులు దల్లి అప్పలరెడ్డి, సీ పీ రెడ్డి, ఉప్పాడ అప్పలరెడ్డి నీలాపు సన్యాసమ్మ, కోల మోహన్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

భీమునిపట్నం : మంత్రి క్యాంపు కార్యా లయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ను మంత్రి అవంతి శ్రీనివాస్ ప్రారంభించారు అనంతరం చిన్న బజార్ లో ఉన్న వై ఎస్ ఆర్ విగ్రహానికి మంత్రి పూల మాలలు వేసి నివాలు అర్పించారు.అక్కడ అన్నదాన శిభిరాన్ని మంత్రి అవంతి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న రాజ్యం రామరాజ్యం తలపించే విధంగా పరిపాలన చేశారని కొని యాడారు, మహానేత బౌతికంగా మన మద్యలేకపోయిన అయిన పెట్టిన అటువంటి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడు గుండెచప్పుడు లో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో

వైసీపీ నాయుకులు అక్కరమాని రాము నాయుడు, ఎస్ కరుణాకర్ రెడ్డి, ఎస్ గిరి బాబు,కో ఆప్షన్ మెంబర్ కొప్పల ప్రభావతి , ఆల్లిపిల్లి నరసింగ రావు, వి కొండబాబు, వాసుపల్లి ఎళ్లాజీ రావు (రంగ),గుండాసు. మధు నాయుడు , ఎం.రాము,అర్ ప్రభాకర్ నాయుడు, పందిరి విజయ్,జీ .సన్యాసిరావు, సి హెచ్ గౌరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ యువకుడికి కొత్తగా పెన్షన్ మంజూరు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ యువకుడు రొంగలి కామేష్కు కొత్తగా పెన్షన్ మంజూరైంది. వైయస్సార్ పింఛన్ కానుకలో భాగంగా.....

మంజూరైన ఐదువేల రూపాయలను గ్రామ సర్పంచ్ రుత్తల సీతారాయుడు ఆ యువకుడి ఇంటికి వెళ్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో...

గ్రామ కార్యదర్శి నాగేశ్వరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ స్రవంతి, ఎఎన్ఎం భవాని తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### - రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

### -ఆఫ్కాఫ్, మత్స్యకార సంఘాల తో సమీక్ష నిర్వహించిన మంత్రి సీదిరి



అమరావతి : రాష్ట్రంలో మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాల చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి అధ్యక్షతన పదమూడు జిల్లాల మత్స్యకార ఫెడరేషన్ చైర్మన్లు, ఆఫ్కాబ్ చైర్మన్ లతో పలు సమస్యలను పరిష్కరించడానికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. ఇటీవలే విడుదల చేసినటువంటి జీవో నెంబర్ 217 దానికి అనుసంధానంగా నెల్లూరు జిల్లాలో చేపట్టబోటటువంటి (యం.ఐ ట్యాక్స్) వంద హెక్టార్ల విస్తీర్ణం కలిగినటువంటి చెరువుల వేలానికి సంబంధించి మత్స్యకార సొసైటీలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడానికి ఈరోజు ఆఫ్కాఫ్ జనరల్ బాడీ సమావేశం రాష్ట్ర మత్సశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఆఫ్కాఫ్ డైరెక్టర్లు వివిధ జిల్లాల చైర్మన్ల మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం పని చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా అన్యాయం జరగదని విశ్వాసం వ్యక్తం చేశారు. మరి అలాగే ఈ పైలెట్ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ జరిగిన తర్వాత ఈ ప్రాజెక్టు విధివిధానాలు, తర్వాత వచ్చిన ఫలితాలను సైతం వివిధ రకాలుగా విశ్లేషించి తదుపరి కార్యాచరణ రూపొందించాలని సబ్జత్తి చేశారు.

ఈ జీ.ఓ పట్ల మత్స్యకారులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇది కేవలం 100 హెక్టార్ల పైబడి ఉన్నటువంటి చెరువులను మాత్రమే నెల్లూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 27 ట్యాంకర్లను చేస్తున్నాము కావున ఎవరూ ఆందోళన చెందకుండా ఇలాంటి విధానపరమైన ఇటువంటి నిర్ణయాల విషయంలో రాజకీయాలకు తావివ్వకుండా మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ ఉన్నటువంటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనందరం అండగా ఉండాలని ఈ సమావేశంలో తెలియజేశారు.

మత్స్యకారుల శ్రమని దోపిడీ చేసే విధానాన్ని నివారించే దానిలో భాగంగా ప్రతి మత్స్యకారుడి కి ఖచ్చితమైన టువంటి ఆదాయం వచ్చే విధంగా విధానాలు చేయడం కోసం ఆక్షన్ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలియజేశారు.

అంతే కాకుండా రాష్ట్రంలో గత ప్రభుత్వాలు 1990 లో మత్స్యకారుల అభివృద్ధికి ఇచ్చిన జీ.ఒ ని ఇచ్చిన విషయం తెలిసిందే. 1999 సంవత్సరంలో అదే జీ.ఒ ని సవరించి నిర్దిష్టమైన ట్యాంకులు అంచనా వేసి మత్స్యకారులకు లీజు ఎమౌంటు ఫిక్స్ చేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో సుదీర్ఘమైన పాదయాత్ర చేసినప్పుడు రాష్ట్రంలో మత్స్యకారులు పలు సమస్యలు జగనన్న దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారుల సమస్యలు దృష్టిలో ఉంచుకుని 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జి.ఒ నెంబరు 217 తీసుకు వచ్చి మత్స్యకారుల అభువృద్ధి దిశానిర్దేశం చేసిందని అన్నారు. చిన్న చిన్న చెరువులు, రిజర్వాయర్లు కలిపి రాష్ట్రంలో 6,45,790 హెక్టార్ల విస్తీర్ణం ఉందని తెలిపారు. అయితే 100 హెక్టార్ల పైబడి 582 ట్యాంకులు ఉన్నాయని అన్నారు. అందులో 337 ట్యాంకులు మత్స్యశాఖ కోపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో 1 లక్ష 29 వేల విస్తీర్ణం లో వాటికి ఆధ్వర్యంలో ఉన్నాయని తెలిపారు. 240 ట్యాంకులు 4,87,063 హెక్టార్ల గ్రామ పంచాయతీ ఆధినంలో ఉన్నాయని అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 5 ట్యాంకులలో కడప లో 3, కర్నూలు లో 1, విశాఖపట్నంలో 1 కలిపి మొత్తం 5 ట్యాంకులు 2 వేల హెక్టార్లలో ఇప్పటికే ఆక్షన్ వేయడం అనే ప్రక్రియ జరిగిఉందని తెలిపారు. మత్స్యకారులు స్వతంత్రంగా అభివృద్ధి చెందేందుకు సొసైటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఒక హెక్టార్ కు ఒక సభ్యుడు 25 వేల రూపాయలు చెల్లిస్తే తిరిగి ఆ సభ్యుడకు ప్రభుత్వం 15 వేల రూపాయలు అందిస్తున్న విషయం సభ్యులు తెలుసుకోవాలని మంత్రి కోరారు. మత్స్యకార సోదరులయ ఆఫ్కాబ్ లో సభ్యులుగా ఉండటం అనేది ఒక గౌరవమైనదని అన్నారు.రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు గా కొన్ని పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి విషయంలో మీ అందరి సలహాలు సూచనలు తీసుకుని మత్స్యకారుల అభువృద్ధి పాటుపడతామని అన్నారు. ప్రతి ఒక్కరి ప్రయోజనాలు కాపాడే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందరం పనిచేస్తామని హామి ఇచ్చారు.

ఈకార్యక్రమంలో మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజుతో పాటు ఫిషరీస్ కమీషనర్ కన్నబాబు, ఆఫ్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు, ఆఫ్కాఫ్ డైరెక్టర్లు, వివిధ జిల్లాల మత్సకార సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చోడవరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు డివిఎం నాయుడును సత్కరించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం : ఏపీయూ డబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఇటీవల ఏక గ్రీవంగా ఎన్నికైన ఆంధ్ర ప్రభ చోడవరం పీసీ సెంటర్ ఇంచార్జి, దొడ్డి ముత్యాల నాయుడు (డివిఎం నాయుడు)ను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం సత్కరించారు.


ఈ సందర్భంగా డివిజన్ నాయుడును యూని యన్ నాయకునిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వై సి పి నాయకులు ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ , శ్రీకాంత్, ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సానా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో 35వవార్డులో పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ



విశాఖపట్నం : మరణంలేని మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆయనని స్మరించుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, పెన్షన్,ఫీజు రీయింబర్సుమెంట్ రైతులకు ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,ఎన్నో సంక్షేమ పథకాలు నెరవేర్చిన మరుపురాని మహా నేత వైయస్ఆర్ అని ప్రతిష్టాత్మకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొప్ప గా పరిపాలన చేశారు ఇతర రాష్ట్రాల కు ఇన్స్పిరేషన్ గా ఆ రోజు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారు హామీలు ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చారూ అని కొని యాడారు. గురువారం 12వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా 35వ వార్డు లో పారిశుద్ధ్య సిబ్బంది వారి కి ఆర్పిల కి సుమారు 150 మంది కి ఒక్కక్కరికి 1500/- రూపాయలు విలువచేసే నిత్యా వసర కిరాణా వస్తువుల కార్యక్రమంలో ను ముఖ్య అతిథి గా విచ్చేసిన ద్రోణంరాజు వాత్సవ, కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అందరూ కలసి పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఈ ఏడాది వినాయకచవితి కి 5000 వేల మట్టి వినాయక ప్రతిమలను విశాఖ నగరమంతా ఉచిత పంపిణీ కు స్వాతి ప్రోమోటర్స్ సంస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంస్థ ఎం.డి రమేష్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మొదటి మట్టి వినాయక ప్రతిమను ఎం.పి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డికి ఆయన నివాసంలో స్వాతి సంస్థ ఎం.డి రమేష్ రెడ్డి అందచేశారు.

# మరుపురాని మహానేత డాక్టర్ వై.యస్.ఆర్

## - కె.కె రాజు

### - ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో స్వర్గీయ వైయస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



సీతమ్మధార : తెలుగు రాష్ట్రాల్లో మరపురాని మహా నేత దివంగత ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు కొనియాడారు . గురువారం స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త కె కె రాజు ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించి ఆయనకి నివాళులు అర్పించారు.అనంతరం పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సుభిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించినదని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.అదే స్ఫూర్తితో ఆయన తనయుడు గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.ప్రసాద్,కె.వి.యన్.శశికళ,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,యస్.పద్మా రెడ్డి,సారిపల్లి గోవింద్,ఆళ్ళ లీలావతి,రెయ్యి వెంకటరమణ,చల్లా రజిని,కో-ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,కె.వెంగళరావు, వార్డు అధ్యక్షలు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,నీలి రవి,దుప్పలపూడి శ్రీనివాసరావు,పి.సునీత,సీనియర్ నాయకురాలు పేడాడ రమణి కుమారి,రాష్ట్ర,పార్లమెంట్, సిటీ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు& సభ్యులు,బి.సి కార్పొరేషన్ చైర్మన్&డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వినాయక చవితి వేడుకల్లో కోవిడ్ నిబంధనలు

# తప్పనిసరిగా పాటించాలి

#### - విశాఖపట్నం జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు



విశాఖపట్నం (రూరల్) : వినాయక చవితి వేడుకల్లో తప్పనిసరిగా ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ తెలిపారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున గణేష్ విగ్రహాలను/పండాలను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేయడానికి మరియు గణేష్ విగ్రహాలతో ర్యాలీ చేయడం, నిమజ్జనం చేయడం, మైక్ సెట్ వాడడానికి అనుమతి లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఆలయాల్లో పూజలకు వెళ్ళినపుడు పూజా సామాగ్రి కొనుగోలుకు మార్కెట్ కి వెళ్ళినప్పుడు విధిగా మాస్కులు ధరించడం భౌతిక దూరం పాటించడం, తరచుగా చేతులను శానిటైజ్ చేయాలన్నారు. ఇప్పటికే కొవిడ్ ముప్పు పొంచి ఉందన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, రాబోవు పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు గుమికూడా వద్దని వీలైనంత వరకు ప్రజలు ఇళ్ల వద్దనే పూజలు నిర్వహించుకోవాలని సూచించారు. వ్యాక్సిన్లు వ్యాధి నుంచి రక్షణ మాత్రమే కల్పిస్తాయని అందువలన వ్యాక్సినేషన్ తర్వాత ప్రతి ఒక్కరూ మాస్కు తప్పనిసరిగా వాడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు పాటించని వారిపై డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.





దివంగత మహానేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి దినోత్సవం సందర్భంగా 42వ వార్డులో నందగిరి నగర్ లో ఉన్న ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ ఛైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సమైక్య రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి ఆ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా వినూత్నమైన పరిపాలన సాగించారని వైయస్సార్ సేవలను కొనియాడారు. ఆ మహానేత ఆశయాలకు అనుగుణంగా నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమం పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నవరత్నాలతో దేశని కే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ గా నిలిపిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### దోమల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దండి

#### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన

విశాఖపట్నం : దోమల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ జివిఎంసి సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమలు వృద్ధికి ఎక్కువగా అవకాశాలు ఉన్నాయన్నారు. నివాసిత కాలనీలో, మురికివాడలలో పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన పరుస్తూ, నిత్యం ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను మలేరియా సిబ్బంది నిత్యం నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. దోమల నివారణకు ముఖ్య భూమిక ప్రతి చోటా పరిశుభ్రతేనని, అందుకు ప్రజలు పూర్తి సహాయ సహకారాలు జివిఎంసి సిబ్బందికి అందించాలని కమిషనర్ అన్నారు.

నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు, సామాజిక సంఘ సభ్యులు కూడా జివిఎంసి సిబ్బందితో కలిసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ఒక నిరంతర ప్రక్రియ అని ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. అందుకు ప్రతి శుక్రవారం విధిగాను ప్రతి ఇంటిలో పాటించాలన్నారు. దోమలు రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటించాలన్నారు. తద్వారా దోమల వృద్ధిని పూర్తిగా అరికట్టవచ్చునని.., మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులను అదుపు చేయవచ్చునన్నారు. దోమలు వృద్ధిచెందకుండా ప్రతి రోజూ, ప్రతి ఇంటా సర్వే నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శులకు, వాలంటీర్లకు, మలేరియా సిబ్బందికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు.

# కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలన్నీ ఫిబ్రవరి నెలాఖరులోగా చెల్లిస్తాం

### - సీజ్ చేయబడ్డ జివిఎంపి కాంట్రాక్టర్ల అసోసియేషన్ గదిని తిరిగి అప్పగిస్తాం

### - రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి




విశాఖపట్నం : జివిఎంసి కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు సంబందించి పెండింగ్ బకాయిలన్నీ పిబ్రవరి నెలాఖరునాటికి పూర్తిగా చెల్లిస్తామని రాజ్యసబ సబ్యులు విజయసాయి రెడ్డి తెలిపారు. గురువారం ఓ ప్రైవేటు హొటల్లో నిర్వహించిన జివిఎంపి కాంట్రాక్టర్ల ఆత్మీయ సమ్మేళనానికి విజయసాయి రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కాంట్రాక్టర్ల పెండింగు బిల్లులకు సంబందించి జివిఎంసి మేయర్ హరి వెంటర్ కుమారి, ఎంపి ఎంవివి సత్యన్నారాయణ మరియు ఇతర ముఖ్యనేతలు తన దృష్టికి తీసుకువచ్చారని ఈ మేరకు తాను జివిఎంసి కమీషనర్ తోనూ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంటు స్పెషన్ చీఫ్ సెక్రటరీతోనూ మాట్లాడానని అన్నారు. గత నెలలో 56 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందని, ఇంకా చెల్లించాల్సిన బకాయిలు మెత్తం 310 కోట్ల ఉన్నాయని అన్నారు. బకాయి పడ్డ మెత్తాన్ని విడతలవారీగా చెల్లించేందుకు ఉన్నతాదికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ నెలలో మరో 60 కోట్లు చెల్లించే విధంగా చర్యలు చేపట్టామని, నవంబర్ నెలాఖరుకల్లా 100 కోట్లు, జనవరి నెలాఖరుకల్లా మరో 100 కోట్లు చెల్లిస్తామని, మిగిలిన 50 కోట్లు పిబ్రవరి నెలాఖరుకల్లా చెల్లించి మెత్తం బకాయిలు చెల్లింపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కోవిడ్ ప్రభావంతో ఏర్పడ్డ ఆర్ధిక ఇబ్బందులు కారణంగా ఈ విధంగా చెల్లించేదుకు నిర్ణయం తీసుకున్నామని దీనికి కాంట్రాక్టర్లందరూ సహకరించాలని కోరారు. ఒక్క టాక్స్ కలెక్షన్ తప్ప మిగతా రాబడులన్నీ సెంట్రల్ పూల్ లోకి సీఎఫ్ ఎం ఎస్ ద్వారా వెళ్లిపోతాయని తెలియజేశారు. ఏ కాంట్రాక్టర్ కూడా ఆర్ధిక పరమైన ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని కాంట్రాక్టర్లకు ప్రబుత్వం అండగా ఉంటుందని అన్నారు. కాంట్రాక్టర్లు భవిష్యత్ లోనూ స్వేచ్ఛగా పనులు కొనసాగించాలని ఎట్టి పరిస్థితిలోనూ అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాలు కాపాడడం ప్రభుత్వం భాద్యత అని గుర్తు చేసారు. జివిఎంసి ప్రాంగణంలోని కాంట్రాక్టర్ల అసోషియేషన్ గదిని ఒకటిన్నర సంవత్సరాల క్రితం సీజ్ చేయబడిందని దానికి పూర్వవైభవం తెచ్చి తిరిగి కాంట్రాక్టర్ అసోషియేషన్ కు అప్పగించేవిధంగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు జివిఎంసి కమీషనర్ తో మాట్లాడి రూమ్ ను స్వాదీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలోపర్యాటన శఖా మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపి ఎంవివి సత్యన్నారాయణ, జివిఎంసి మేయర్ గొళగాని హరి వెంకట కుమారి, డాక్టర్ మళ్ళా విజయ ప్రసాద్, డిప్యూటి మేయర్లు, కాంట్రాక్టర్లు గొంపా భాను,రొంగలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్ఆర్ హయాంలో లీగల్ సెల్ బలోపేతం చేసేందుకు కృషి చేశారు

### - నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో మరింత మందికి లీగల్ సేవలు

### - దివంగత వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులర్పించిన విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ



విశాఖ సిటీ : దివంగత మహానేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఆసిల్ మెట్ట జంక్షన్ వేమన మందిరము వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి ఆ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా వినూత్నమైన పరిపాలన సాగించారని వైయస్సార్ సేవలను కొనియాడారు. ఆ మహానేత ఆశయాలకు అనుగుణంగా నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమం పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నవరత్నాలతో దేశని కే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ గా నిలిపిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్న న్యాయవాదులను ఒకే తాటిపై నడిపించి రానున్న రోజుల్లో లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని కరణం కృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కోర్ కమిటీ అధ్యక్షుడు జిఎం రెడ్డి, సీనియర్ బార్ కౌన్సిల్ నెంబర్లు ఎస్. కృష్ణ మోహన్ , బైపా అరుణ్ కుమార్, లీగల్ సెల్ న్యాయవాదులు చిన్న, శ్రీనివాస రావు, సత్యారావు, చిన్నారావ్, సుబ్బారావు, మహిళా న్యాయవాదులు తదితర లీగల్ సెల్ నుండి అధిక సంఖ్యలో పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com